1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 99 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 14 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 99 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Tuesday 14 April 2026 PAGES : 8 PRICE : 3/-



## బాంబులు..తూటాలకు ఓట్లతో సమాధానమిస్తారు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 13)

త్వరలో జరగనున్న ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబు ఇస్తారని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మమత ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని.. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది భాజపానేనని అన్నారు. పోలింగ్ రోజు ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా టీఎంసీ గూండాలు తమ ఇళ్లలోనే ఉండాలని.. ▶మిగతా 2లో



## ముక్కలు చేసే ముఠాలకు తృణమూల్ వత్తాసు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 13)

ఈశాన్య రాష్ట్రాలను దేశంలో ఇతర ప్రాంతాలతో అనుసంధానించే వ్యూహాత్మక సిలీగుడీ నడవాతో సంబంధాల్లేకుండా చేస్తామన్న టుక్డే-టుక్డే ముఠాలకు తృణమూల్ కాంగ్రెస్ వత్తాసు పలుకుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బుజ్జగింపు రాజకీయాలే దీనికి కారణమని విమర్శించారు. అలాంటివారికి మద్దతిస్తున్న తృణమూల్ అసలు నైజమేంటో ప్రజలు గ్రహించాలని కోరారు. ఆదివారం పశ్చిమ బెంగాల్‌లోని సిలీగుడీలో ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. కేంద్ర పథకాలను అమలు చేయకుండా ▶మిగతా 2లో

# ఏపీలో పరిశ్రమల ఏర్పాటు మరింత సులభం...

## బ్రిటీష్ కాలం నాటి చట్టాల రద్దుపై చంద్రబాబు కీలక ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 13)

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు, నిబంధనలను సులభతరం చేసేందుకు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాలను తొలగించి, వ్యాపారవేత్తలకు అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆర్డినెన్స్‌లు జారీ చేసి అయినా సరే, సంస్కరణలను వేగంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డి-రెగ్యులేషన్ ఫేజ్-2 కార్యక్రమంపై చర్చించేందుకు కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని బృందం సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రితో భేటీ అయింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కేంద్ర బృందంతో సీఎం సమీక్ష.. మే నాటికి ఫేజ్-2 పూర్తి లక్ష్యం**

కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం, రాష్ట్రంలో డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో విస్తృతంగా చర్చించింది. పరిశ్రమల ఏర్పాటులో వేగాన్ని పెంచడం, అనుమతులను సులభతరం చేయడం, అనవసర నిబంధనలను తొలగించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సందీప్ పౌండ్రిక్ సీఎంకు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న విధానాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయా శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-1లో భాగంగా 7 శాఖల్లో 23 ప్రాధాన్యత అంశాలను పూర్తి చేశామని, ఫేజ్-2లో 28 అంశాలను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అధికారులు వివరించారు. మొత్తం 47 సిఫార్సుల్లో ఇప్పటివరకు 18 అమలు కాగా, మే 31 నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ▶మిగతా 2లో



## 25వ సవరణ ట్రంప్‌ను గద్దె దించగలదా?.. తెరపైకి కీలక చర్చ!



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 13)

ఇరాన్, అమెరికా మధ్య శాంతి చర్చలు విఫలమై ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు మళ్లీ ఊపందుకున్నాయి. ఇరా ఓన్‌పై ట్రంప్ వాగ్దాడుల నేపథ్యంలో ఆయనను అధికారం నుంచి తప్పించేందుకు రాజ్యాంగంలోని 25వ సవరణను ప్రయోగించాలనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, ఈ డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఇది కార్యరూపం దాల్చడం దాదాపు అసాధ్యమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

**ఏమిటీ 25వ సవరణ?**

అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ హత్య తర్వాత అధ్యక్ష పదవిలో ఆకస్మికంగా ఖాళీ ఏర్పడితే నాయకత్వ కొనసాగింపునకు భరోసా కల్పించే లక్ష్యంతో 1967లో 25వ సవరణను ఆమోదించారు. అధ్యక్షుడి మరణం, ▶మిగతా 2లో

## అమెరికాకు ఇరాన్ 'మ్యాథ్స్' వార్నింగ్: దాని అర్థమేంటో..?



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 13)

చర్చలు విఫలమైన వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన బెదిరింపులకు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ వ్యంగ్యంగా బదులిచ్చారు. పెట్రోల్ ధరలు తలచుకొని అమెరికన్లు బాధపడతారని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అలాగే కొన్ని మ్యాథ్ సింబల్స్‌ను షేర్ చేశారు. "ప్రస్తుతం ఉన్న ధరలను ఎంజాయ్ చేయండి. ఇప్పుడు 4 నుంచి 5 డాలర్ల మధ్య ఉన్న పెట్రోల్ ధరలను తలచుకొని దిగ్బంధం తర్వాత ఎలాగూ బాధపడతారు" అని స్పీకర్ రాసుకొచ్చారు. ▶మిగతా 2లో

## చంద్రబాబు అవినీతి దాహం వల్ల రాష్టానికి అమరావతి మోయలేని భారంగా మారింది: పేర్ని నాని

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 13)



ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరు, ఆయనకున్న అవినీతి దాహం వల్ల రాష్ట్రానికి అమరావతి ఒక మోయలేని భారంగా మారిందని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏపీ రాజధాని అంశంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాల మధ్య రాజధాని ఏర్పాటు చేస్తే వచ్చే ఇబ్బంది ఏమిటని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని దివాలా తీసేలా రాజధానిని నిర్మిస్తున్నారని ▶మిగతా 2లో

## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది: గుడివాడ అమర్నాథ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 13)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని 'పుత్రజయ' నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు.ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే (ఖఖ) రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ▶మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ చట్టంపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం: మల్లికార్జున ఖర్గే



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 13)

మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియమ్) అమలుపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ నడుం బిగించింది. ఈ చట్టంపై భాగస్వామ్య పక్షాలన్నింటితో చర్చలు జరపడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ఏప్రిల్ 15న తమ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ▶మిగతా 2లో

## పారిశ్రామిక విధానంలో ఏపీ దూకుడు... ఆశ్చర్యపోయిన కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 13)



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, అనవసర నిబంధనలను తొలగించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 ప్రతిపాదనలపై సోమవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, పారిశ్రామిక అనుమతుల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పలు ఆదేశాలు జారీ చేశారు.

**ఏపీ స్పీడ్ బాగుంది! :** రాష్ట్ర ప్రభుత్వ వేగాన్ని, ఆలోచనా విధానాన్ని చూసి కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాము ప్రతిపాదించిన దానికంటే రాష్ట్రం ఎంతో ముందుందని ప్రశంసించారు.డీ-రెగ్యులేషన్ ఫేజ్-3ని ఎప్పుడు ప్రారంభిస్తారని సీఎం ఆరా తీయగా, జూన్ నుంచి దానిపై కసరత్తు చేస్తామని సందీప్ పౌండ్రిక్ తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని చంద్రబాబు సూచించారు. తాము ఇప్పటికే డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అధునాతన వ్యవస్థలను వినియోగిస్తున్నామని కేంద్ర బృందానికి వివరించారు.

**800 నిబంధనలు ఇక 100కి కుదింపు :** ప్రస్తుతం పరిశ్రమల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న 800కు పైగా నిబంధనలను కేవలం 100 లోపునకు కుదించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పర్మిషన్లు, లైసెన్సుల సంఖ్యను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని స్పష్టం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే అది జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా చూడాలని, ▶మిగతా 2లో

# ఏపీలో పరిశ్రమల ఏర్పాటు మరింత సులభం...

**బ్రిటీష్ చట్టాల రద్దు.. అనుమతుల సరళీకరణపై కీలక ఆదేశాలు**

పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని, క్లిష్టతను పూర్తిగా తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాలను రద్దు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు, లైసెన్సుల సంఖ్యను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని ఆదేశించారు. అయితే, ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అనవసర వేధింపులు తగ్గించేందుకు థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, డబుల్ లైసెన్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని సూచించారు. వ్యాపార రిజిస్ట్రేషన్లకు జీవితకాల చెల్లుబాటు ఉండేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్రానికి అనుకూలంగా ఉండే సరళమైన నిబంధనలు అమలు చేయాలని, ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల ఏర్పాటుకు పట్టే సమయం కనీసం 40 శాతం తగ్గాలని నిర్దేశించారు.

**ఒకే శాఖలో అనుమతుల విలీనం.. అవసరమైతే ఆర్డినెన్సులు**

డి-రెగ్యులేషన్ ఫేజ్-2ను వేగంగా అమలు చేయడానికి అవసరమైన ఆర్డినెన్సులు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు, వ్యాపారాల కోసం ప్రస్తుతం ఉన్న 82 రకాల అనుమతులను దశలవారీగా 57కు తగ్గించాలని సూచించారు. బిల్డింగ్ ప్లాన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటి వాటికి సంబంధించిన 30 ప్రక్రియలను 18కి తగ్గించాలని చెప్పారు. ఒకే శాఖ పరిధిలోని పలు అనుమతులను విలీనం చేయడం, కొన్నింటికి అనుమతులు కాకుండా కేవలం ప్రభుత్వానికి సమాచారం ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

భూ వినియోగ మార్పు అవసరాన్ని తొలగించడం, నాలా చట్టాన్ని రద్దు చేయడం వంటి నిర్ణయాలకు కొనసాగింపుగా, భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత జోనింగ్ విధానాన్ని అమలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అన్ని అనుమతులు ఒకే నోడల్ ఏజెన్సీ ద్వారా లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అఫిడవిట్‌తో వ్యాపారం.. డిజిటలైజేషన్‌కు పెద్దపీట**

పెట్టుబడిదారులకు మరింత భరోసా కల్పించే దిశగా, అఫిడవిట్ ఆధారంగానే వ్యాపారం ప్రారంభించే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. నిర్దిష్ట కాలం పాటు తనిఖీలు తగ్గించడం వంటి సంస్కరణలతో అనుకూల వాతావరణం సృష్టించాలని అన్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగం నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశించారు.

దరఖాస్తు నుంచి అనుమతి వరకు మొత్తం ప్రక్రియను డిజిటలైజ్ చేయాలని, దీనివల్ల పారదర్శకత పెరుగుతుందని వివరించారు. మీ సేవా, సింగిల్ డెస్క్ పోర్టల్, వాట్సాప్ గవర్నెన్స్ 'మన మిత్ర' వంటి వ్యవస్థల ద్వారా ప్రజలకు, వ్యాపారులకు సేవలను సులభతరం చేయాలని ఆదేశించారు. పర్యాటకం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో కూడా అనుమతుల సరళీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.

**ఏపీ పనితీరు అద్భుతం.. ఫేజ్-3లో ఏఐకి ప్రాధాన్యం**

డి-రెగ్యులేషన్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిస్తున్న చొరవను, పనితీరును కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ ప్రశంసించారు. కేంద్రం ప్రతిపాదించిన అంశాల కంటే ఏపీ మెరుగ్గా పనిచేస్తోందని, నిర్దేశిత గడువులోగా ఫేజ్-2ను పూర్తి చేస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ, 'నేషన్ ఫస్ట్' నినాదంతో పనిచేస్తున్నామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానానికి మారామని తెలిపారు. అటవీ చట్టాలను కూడా సరళీకరించాలని కేంద్ర బృందానికి సూచించారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-3లో టెక్నాలజీ, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్ వంటి వ్యవస్థలను వినియోగిస్తున్నామని వారికి వివరించారు.

# బాంబులు..తూటాలకు ఓట్లతో సమాధానమిస్తారు

లేదంటే ఫలితం వెలువడిన అనంతరం వారిని కటకటాల వెనక్కి పంపుతామని హెచ్చరించారు. బెంగాల్‌లోని రాణిగంజ్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా అణచివేసిందని.. ఇప్పుడు చొరబాటుదారులను తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అమిత్‌షా అన్నారు. బెంగాల్ సహా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి చొరబాటుదారులను బయటకు పంపిస్తామన్నారు. గతంలో మమతా బెనర్జీ మద్దతిచ్చిన మన్మోహన్ సింగ్

## మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఉగ్రవాదంపై ఎన్నడూ చర్యలు తీసుకోలేదని.. దానికి బదులుగా ఉగ్రవాదులకు బిర్యానీతో విందు ఇచ్చిందని ఆరోపించారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం పహల్గాం దాడులకు ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బకొట్టిందన్నారు.

రాత్రి సమయాల్లో మహిళలు బయట తిరగాల్సిన అవసరం ఏముందని ఒకప్పుడు మమత ప్రశ్నించారని అమిత్ షా పేర్కొన్నారు. అటువంటి మాటలు ఆమె పదవికే సిగ్గుచేటని అన్నారు. అర్ధరాత్రి కూడా మహిళలు ధైర్యంగా తిరిగే వాతావరణాన్ని తాము బెంగాల్‌లో సృష్టిస్తామన్నారు. ఆర్జీకర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# ముక్కలు చేసే ముఠాలకు తృణమూల్ వత్తాసు

అభివృద్ధిని టీఎంసీ అడ్డుకుందని ఆరోపించారు. 'దేశం ముక్కలుగా విడిపోవాలని భావించే ముఠాలు మన ఈశాన్య భారతావని విడివడాలని కోరుకుంటున్నాయి. అందుకే సిలీగుడీ కారిడార్‌తో (చికెన్స్ నెక్) అనుసంధానత ఉండకూడదని భావిస్తున్నాయి. అది దేశ రక్షణకు, సుసంపన్నతకు ఎంతో కీలక ప్రాంతం. రాష్ట్రంలో బెదిరింపుల పాలనతో ప్రజలు విసిగిపోయి, గత 15 ఏళ్లుగా తృణమూల్ ఏమేం చేసిందో లెక్క తెలుసుకోవాలని కోరుకుంటున్నారు. అపరాధాలకు తృణమూల్ మూల్యం చెల్లించుకునేలా భాజపా సర్కారు చేస్తుంది' అని మోదీ స్పష్టం చేశారు. శనివారం 15 కి.మీ. రోడ్డుషోకు లభించిన స్పందన తనను కదిలించిందని, ఆ అభిమానానికి రిటర్న్ గిఫ్ట్‌గా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి తుదిశ్వాస వరకు వారికోసం పోరాడతానని చెప్పారు. కాంగ్రెస్, వామపక్షాలు, టీఎంసీలకు అవకాశం ఇచ్చినట్లే ఈసారి భాజపాను ఎన్నుకుంటే రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని పునరుద్ధరిస్తామని హామీఇచ్చారు.

# 25వ సవరణ ట్రంప్‌ను గద్దె దించగలదా?.. తెరపైకి కీలక చర్చ!

రాజీనామా లేదా అనారోగ్యంతో విధులకు దూరమైనప్పుడు అధికార మార్పిడి ఎలా జరగాలో ఈ సవరణ స్పష్టంగా వివరిస్తుంది. దీనిలోని సెక్షన్ 3 ప్రకారం అధ్యక్షుడు స్వచ్ఛందంగా తన అధికారాలను తాత్కాలికంగా ఉపాధ్యక్షుడికి అప్పగించవచ్చు. గతంలో కొందరు అధ్యక్షులు వైద్య చికిత్సల సమయంలో ఈ వెసులుబాటును ఉపయోగించుకున్నారు.

**వివాదాస్పదమైన సెక్షన్ 4**

అయితే, ఇందులో అత్యంత కీలకమైనది, వివాదాస్పదమైనది సెక్షన్ 4. దీని ప్రకారం అధ్యక్షుడు తన విధులను నిర్వర్తించలేని స్థితిలో ఉన్నారని ఉపాధ్యక్షుడు, కేబినెట్‌లోని మెజారిటీ సభ్యులు భావించి, ఆ విషయాన్ని లిఖితపూర్వకంగా ప్రకటిస్తే, అధ్యక్షుడి అధికారాలు రద్దయి ఉపాధ్యక్షుడు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారు. ప్రస్తుతం జేడీ వాన్స్ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

**ఎందుకిది అసాధ్యం?**

ఈ ప్రక్రియ అంత సులభం కాదు. ఉపాధ్యక్షుడు, కేబినెట్ తనను వ్యతిరేకించినా, అధ్యక్షుడు ఆ నిర్ణయాన్ని సవాలు చేయవచ్చు. అప్పుడు ఈ అంశం కాంగ్రెస్ (పార్లమెంట్) ముందుకు వెళ్తుంది. అక్కడ ఉభయ సభల్లోనూ (ప్రతినిధుల సభ, సెనెట్) మూడింట రెండొంతుల భారీ మెజారిటీతో తొలగింపు తీర్మానం ఆమోదం పొందితేనే అధ్యక్షుడిని శాశ్వతంగా తప్పించగలరు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఇంతటి భారీ మద్దతు కూడగట్టడం దాదాపు అసాధ్యం. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ గానీ, ట్రంప్ కేబినెట్‌లోని సభ్యులు గానీ అధ్యక్షుడిని ధిక్కరించే సూచనలు ఏమాత్రం కనిపించడం లేదు. రిపబ్లికన్ పార్టీలో ట్రంప్‌కు ఇప్పటికీ బలమైన మద్దతు ఉంది. గతంలో అభిశంసన ప్రక్రియ కూడా విఫలమైన నేపథ్యంలో 25వ సవరణ ప్రయోగం కేవలం సైద్ధాంతిక చర్చకే పరిమితమని, ఆచరణలో దీనికి ఆస్కారం లేదని స్పష్టమవుతోంది.

# అమెరికాకు ఇరాన్ 'మ్యాథ్స్' వార్నింగ్: దాని అర్థమేంటో..?

తర్వాత అని ఒక ఈక్వేషన్ షేర్ చేశారు. అమెరికా గ్యాస్ ధరలను చూపిస్తోన్న మ్యాప్‌ను పోస్టులో ప్రస్తావించారు. అయితే ఇప్పుడు ఆ మ్యాథ్ ఫార్ములా అర్థమేంటా..? అని నెట్టింట ఆరా మొదలైంది.

"దిగ్బంధంతో . చమురు ధరలు సాధారణంగా కాకుండా అమాంతం పెరుగుతాయి " అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. "సరఫరా పరిమితం అవుతుంది.. ఆ తర్వాత ధరలు పెరుగుతాయి.. దాంతో ఒత్తిడి తీవ్రమవుతుంది. అందుకే చౌకగా ఉన్నంతకాలం ఆ ధరలను ఆస్వాదించండి" అని మరో యూజర్ దీనికి అర్థం చెప్పారు.కాగా.. శాంతి చర్చలు విఫలం కావడంతో హర్మూజ్ జలసంధి (హార్మూజ్ జలసంధి)ని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే ఇరాన్‌పై దాడులకు ట్రంప్, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వస్తోన్న వార్తలతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త వాతావరణం కనిపిస్తోంది.

# చంద్రబాబు అవినీతి దాహం వల్ల రాష్ట్రానికి అమరావతి మోయలేని భారంగా మారింది: పేర్ని నాని

ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న మంత్రులతో వైసీపీ అధినేత జగన్ ను బూతులు తిట్టిస్తూ, అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని మండిపడ్డారు.రాజధాని అనేది సిరిసంపదలను ఇచ్చేలా ఉండాలి తప్ప, అప్పుల పాలు చేసేలా ఉండకూడదని పేర్కొన్నారు. 'మావిగన్' అనే ప్రతిపాదనతో తక్కువ ఖర్చుతో రాజధానిని నిర్మించుకోవచ్చని, దీనిపై ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. చంద్రబాబుకు విశ్వసనీయత లేదని గతంలో ఎన్టీఆరే స్వయంగా అన్నారని గుర్తుచేశారు. వెన్నుపోటు రాజకీయాలతో, ఎమ్మెల్యేలను కాసులతో కొనుగోలు చేసిన చరిత్ర చంద్రబాబుదని దుయ్యబట్టారు. గతంలో ఆయన కేబినెట్‌లోని మంత్రులే ఆయనను తీవ్రంగా విమర్శించారని అన్నారు.చంద్రబాబు అంతులేని అవినీతితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్ని నాని హెచ్చరించారు. అమరావతి విషయంలో ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు భవిష్యత్తులో రాష్ట్రానికి తీరని నష్టం కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మహిళా రిజర్వేషన్ చట్టంపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం: మల్లికార్జున ఖర్గే

మహిళా రిజర్వేషన్ల వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశంపై కేంద్రం లోతైన చర్చలు జరపడం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాకులాడుతోందని ఖర్గే విమర్శించారు. ప్రభుత్వం అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేయకపోవడం వల్ల తామే చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది కాంగ్రెస్ చిరకాల వాంఛ అని, గతంలో సోనియా గాంధీ ఈ దిశగా గట్టి ప్రయత్నాలు చేశారని గుర్తుచేశారు. అప్పట్లోనే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత తమదేనని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు వ్యక్తపరిచే అభిప్రాయాలను, తీసుకున్న నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని ఖర్గే వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత, వేగం ఉండాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే బీజేపీ నేతలు మహిళా రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరిని స్పష్టం చేస్తున్న తరుణంలో, కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఈ భేటీ రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

# పారిశ్రామిక విధానంలో ఏపీ దూకుడు... ఆశ్చర్యపోయిన కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి

డబుల్ లైసెన్సింగ్ వంటి పద్ధతులను పూర్తిగా తొలగించాలని సూచించారు. ఈ సంస్కరణలన్నింటినీ మే నెలాఖరులోగా అమల్లోకి తెచ్చేందుకు వీలుగా అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తు స్వీకరణ నుంచి అనుమతుల జారీ వరకు మొత్తం ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని, తద్వారా పారదర్శకతను పెంచాలని నిర్దేశించారు. ఈ మార్పుల వల్ల పరిశ్రమల ఏర్పాటుకు పట్టే సమయంలో 40 శాతం ఆదా కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే, నిబంధనల సరళీకరణ పేరుతో ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో రాజీ పడకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. వేధింపులకు ఆస్కారం లేని విధంగా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. అటవీ చట్టాలను కూడా వీలైనంత సరళీకృతం చేయాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి ఒక అడుగు ముందుకేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అదే రీతిలో, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించేందుకు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్'ను పాటిస్తున్నామని వివరించారు.

# అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది: గుడివాడ అమర్నాథ్

ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి లేకుంటే భూముల ఆక్రమణకు దిగుతాం

## సిపిఎం హెచ్చరిక




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**


నగరంలోని అర్హులైన పేదలందరికీ తక్షణమే 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని, లేదంటే మూడు నెలల్లో భూముల ఆక్రమణకు దిగుతామని సిపిఎం హెచ్చరించింది. సోమవారం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నగర కార్యదర్శివర్గసభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. ఇళ్ల స్థలాలు కేటాయించకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం గుర్తించిన 20,800 మందిలో 13,000 మందిని అనర్హులుగా ప్రభుత్వం తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. అర్హుల జాబితాపై సమగ్ర విచారణ జరిపించి అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒంగోలులో టిడ్కో ఇళ్లు, ఇళ్ల స్థలాల పంపిణీ జరగకపోవడం పాలకుల వైఫల్యమని పేర్కొన్నారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్ జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రతిరోజూ తాగునీరు ఇస్తామని చెప్పి రాత్రిపూట మాత్రమే సరఫరా చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శివారు ప్రాంతాల్లోని సుమారు 25 కాలనీలకు మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించాలని, ప్రస్తుతం సరైన సరఫరా లేదని విమర్శించారు. పోతురాజు కాలువ, నల్లవాగు పూడికతీసి, సిమెంట్ గోడలు నిర్మించకపోవడం వల్ల నగరం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. నగరంలోని 70 శాతం కాలనీల్లో కాలువల నిర్మాణం సరిగా లేక మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. ఆస్తి పన్నులు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. కాలనీల్లో పార్కుల కోసం వదిలిన భూములను ఆక్రమించే ప్రయత్నాలను అడ్డుకుని, వాటిని రక్షించాలని కోరారు. దళిత కాలనీల్లో రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని పేర్కొన్నారు. పెన్షన్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. నగర ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నగర నాయకురాలు జి. ఆదిలక్ష్మి మాట్లాడుతూ, మహిళల సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి కి మెమోరాండం సమర్పించారు. ఇళ్ల స్థలాల కోసం పేదలు వ్యక్తిగత అర్జీలు అందజేశారు. విచారణ చేసి త్వరలో చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామా శ్రీనివాసులు, వీరాస్వామి, ఎస్డీ హుస్సేన్, టి మహేష్, ధారా వెంకటేశ్వర్లు, కే. శ్రీనివాసరావు, శేషయ్య, రాంబాబు, లక్ష్మీనారాయణ, ఎస్కే సిద్దయ్య, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఉడుముల అంజిరెడ్డికి ఎంపి మాగుంట అభినందన

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 13)**



మండలంలోని ఓబులక్కపల్లి గ్రామ పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి తెలుగు సాహిత్యరంగంలో పరిశోధన చేసి ఇటీవల డాక్టరేట్ డిగ్రీ అందుకున్న ఉడుముల అంజిరెడ్డిని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అభినందించారు. మార్కాపురం జిల్లాగా ఏర్పడిన తరువాత తెలుగు సాహిత్యరంగంలో అత్యున్నత డాక్టరేట్ డిగ్రీ అందుకున్న తొలి పరిశోధకునిగా డాక్టర్ యు అంజిరెడ్డిని ఎంపీ మాగుంట అభివర్ణించారు ఇంతటితో ఆగకుండా సాహిత్యరంగంలో మరింత కృషి చేస్తూ పాఠశాలస్థాయి నుండే విద్యార్థులకు మాతృభాషపై అభిమానాన్ని నూరిపొయ్యాలని, దేశభాషలలో మాతృభాష తెలుగుకు మరింత గౌరవం కలిగేలా తెలుగు ఉపాధ్యాయులు కృషి చెయ్యాలని యం.పి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ప్రస్తుత మార్కాపురం జిల్లాలో దాదాపు పదిమందికి పైగా తెలుగు పరిశోధనా రంగంలో కృషి చేస్తుండడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. యం.పి మాగుంటతో పాటు పెద్దారవీడు మండల ప్రజాప్రతినిధులు గొట్టం శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, ఇండ్లా రామకృష్ణారెడ్డి, శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రాచార్యులు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కోశాధికారి వరికూటి చంద్రశేఖరరెడ్డి తదితరులు డాక్టర్ ఉడుముల అంజిరెడ్డిని అభినందించారు.




ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

14.04.26 మంగళవారం


# జగన్ నెల్లూరుకు ఎందుకు వస్తున్నారో సమాధానం చెప్పాలి

**జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై వైసీపీ నీచ రాజకీయం సిగ్గుచేటు**

**జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ని రూ.288.80 కోట్లతో అభివృద్ధి చేశాం**

**జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు**

**పోర్టులో కొత్త నిర్మాణాలు లేకుండా అడ్డగోలుగా జీవోలిచ్చి కృష్ణపట్నం పోర్టు అభివృద్ధిని అడ్డుకున్న పాపం వైఎస్ దే**

**రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 13)

మంగళవారం జగన్ నెల్లూరు పర్యటనకు ఎందుకు వస్తున్నారో సమాధానం చెప్పాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రశ్నించారు. సోమవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై వైసీపీ నీచ రాజకీయం సిగ్గుచేటు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్ గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోంది. దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడం, దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధికి రూ.45 కోట్ల పెట్టుబడితో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించనున్నాం. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్ మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్‌ను బలోపేతం చేయడంతో పాటు ఏపీని మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలవనుంది. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేశాం. ఈ హార్బర్ ల్యాండింగ్ ప్లాట్ఫామ్లు, వేలం హాళ్లు, వలల మరమ్మతు యార్డు, అంతర్గత రహదారులు, విద్యుత్, తాగునీటి సదుపాయంతో పాటు చేపల నిర్వహణ వంటి ఆధునిక మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నాం. హార్బర్ నిర్మాణం ద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయి. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించాం. ప్రతి ఏడాది ఈ హార్బర్ ద్వారా 41 వేల టన్నుల చేపలు దిగుబడి చేసే అవకాశం ఉంది. పోర్టులో కొత్త నిర్మాణాలు లేకుండా నాడు వైఎస్ అడ్డగోలుగా జీవోలిచ్చి కృష్ణపట్నం పోర్టు అభివృద్ధిని అడ్డుకున్నారు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఆ జీఓలన్నీ రద్దు చేసి పోర్టు, హార్బర్ నిర్మాణాలకు మార్గం సుగమం చేశారు. మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. సీఎం చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు అన్ని విధాలా అండగా ఉంటారు. వైసీపీని ప్రజలు 11కి పరిమితం చేసినా నీచ రాజకీయాలు మానలేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# జిల్లాలో రాబోయే 6 నెలల్లో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

**22ఏ నుంచి తొలగించి 150 మంది రైతులకు ఉత్తర్వులు అందజేత**

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 13)

జిల్లాలో రాబోయే6 నెలల్లో రెవెన్యూ సమస్యలను పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 90 శాతం రెవెన్యూ సంబంధించిన అర్జీలు ప్రజల నుండి వస్తున్నాయని అన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటు న్న రెవెన్యూ సమస్య లను పరిష్కరించ దానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని ఆమె చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 22(ఏ)లో నమోదైన సర్వే నెంబర్లను తొలగించడానికి ప్రజల నుండి 450 అర్జీలు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 21 మండలాలకు చెందిన 150 మంది రైతులకు సంబంధించిన భూములను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 22ఏలో నుండి తొలగించి మంగళవారం రైతులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రైతులకు సంబంధించిన భూములు పొరపాటున 22(ఏ)లో నమో దైనట్లయితే వారు తమ సచివాలయాల ద్వారా తొలగించడానికి అర్జీలు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె ప్రజలకు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 150 మంది రైతులకు సంబంధించిన భూములను 22ఏ నుండి తొలగించి రైతులకు ఉత్తర్వుల కాపీలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి పి ప్రభాకర్, కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి శివరామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి బాలు నాయక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాలాజీ నాయక్, జిల్లా రవాణాశాఖ అధికారి రాంబాబు, జిల్లా మహిళాశిశు సంక్షేమశాఖ అధికారి పద్మావతి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ రూఫ్ టాప్ యూనిట్లతో అందరికీ ఉపయోగం




**ఛార్జీలు తగ్గాలంటే పునరుత్పాదక విద్యుత్తే ప్రత్యామ్నాయం**

**రాష్ట్రవ్యాప్తంగా రూ.8 వేల కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు**

**దర్శి నియోజకవర్గంలో పీఎం సూర్యఘర్ అమలుకు రూ.50.39 కోట్లు**

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 13)

దర్శి: రోజు రోజుకూ పెరుగుతున్న కరెంట్ వాడకం, పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు, ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రజలందరూ సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం, దొనకొండ మండలంలోని మల్లంపేట కాలనీలో మంత్రి గొట్టిపాటి సోమవారం నాడు పర్యటించారు. పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా గ్రామంలోని 44 ఎస్సీ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల వినియోగాన్ని పెంచుకోవాలని ప్రజలకు సూచించారు. సబ్సిడీతో కూడిన సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం ఉంటుందని అన్నారు. మనం వాడుకునే విద్యుత్ ను మన ఇంటిపైనే ఉత్పత్తి చేసుకునే అవకాశం సోలార్ రూఫ్ టాప్ లో ఉందని వివరించారు. ఒక్కో సోలార్ ప్లాంట్ తో సుమారు 300 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దర్శి నియోజకవర్గంలో పీఎం సూర్యఘర్ అమలు కోసం రూ.50.39 కోట్ల నిధులను కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోలార్ కనెక్షన్ తీసుకునే బీసీలకు రూ.98 వేలు, ఓసీలకు రూ.78 వేలు సబ్సిడీ ఇస్తున్నామని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు వేసిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూపాయి విద్యుత్ ఛార్జీ పెంచకుండానే 13 పైసలు ట్రూ డౌన్ చేసిందన్నారు. రాబోయే కాలంలో విద్యుత్ ఛార్జీలను మరింత తగ్గించే లక్ష్యంతో అనేక చర్యలు చేపడుతున్నామని మంత్రి చెప్పారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాలుట్ల అటవీ ప్రాంతంలో నివసించే 611 ఎస్టీ కుటుంబాలకు (తరువాయి 4లో...)

# ప్రకాశం, మార్కాపురం జిల్లాలలో ప్రమాదాల నివారణకు కార్యాచరణ



- బ్లాక్ స్పాట్‌లు, ఆక్సిడెంట్ జరగటానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో
- 115 ప్రాంతాల్లో కన్‌వెక్స్ మిర్రర్లు, స్ప్రింగ్ పోల్స్ ఏర్పాటు
- ప్రమాదం తర్వాత కాదు, ముందుగానే జాగ్రత్తలు,
- అవగాహనతో ప్రాణాలు కాపాడుకోండి
- ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు,
- రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
- జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

4

# పిసిపల్లి మాజీ సర్పంచ్ గోపవరపు ఎరుకులమ్మ మృతి

**అరుణోదయ వ్యవస్థాపకులు స్వర్గీయ చెన్నారెడ్డి సతీమణి**


**పీసీపల్లిలో నేడు అంత్యక్రియలు**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 13)

పీసీపల్లి మాజీ సర్పంచ్ గోపవరపు ఎరుకులమ్మ (87) సోమవారం రాత్రి కనిగికరిలోని తన నివాసంలో మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మృతి చెందడం జరిగింది. పీసీపల్లి సర్పంచ్‌గా 2001 నుండి 2006 వరకు సేవలందించారు. ఈమె భర్త స్వర్గీయ గోపవరపు చెన్నారెడ్డి కనిగిరిలో అరుణోదయ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి కనిగిరిలో మొదటిగా రెసిడెన్సియల్ స్కూల్ స్థాపించారు. పీసీపల్లి సర్పంచ్‌గా పని చేసిన ఎరుకులమ్మ కాలంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. మంగళావారం ఎరుకులమ్మ భౌతికకాయాన్ని పీసీపల్లికి తీసుకెళ్ళనున్నారు. మంగళవారం సాయంత్రం 3 గంటలకు ఎరుకులమ్మ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆమె కుమారులు గోపవరపు కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, సత్యంరెడ్డి (జర్నలిస్టు) తెలిపారు.

# సోలార్ రూఫ్ టాప్ యూనిట్లతో అందరికీ ఉపయోగం





సోలార్, బ్యాటరీ స్టోరేజ్ యూనిట్లను ఉచితంగా అందించామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్యుత్ లేని గ్రామాలు ఉండకూడదన్న సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల్లో పాలుట్ల తండా వాసులకు మొదటిసారి విద్యుత్ వెలుగులు అందించడం గొప్ప విషయమన్నారు. తండాలు ఉండే ప్రాంతంలో విద్యుత్ లైన్లు వేయడానికి అటవీ శాఖ అనుమతులు ఇవ్వకపోవడంతో రాత్రి సమయాల్లోనూ ఉపయోగపడేలా సోలార్, బ్యాటరీ యూనిట్లను వారికి అందించామన్నారు. దేశవ్యాప్తంగా కోటి సోలార్ కనెక్షన్లకు ప్రధాని మోడీ అనుమతులు ఇస్తే., అందులో 20 లక్షలు ఆంధ్రప్రదేశ్ కే కేటాయించారని మంత్రి గొట్టిపాటి గర్వంగా చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.8 వేల కోట్ల ఆర్డీఎస్ఎస్ నిధులతో కొత్త విద్యుత్ లైన్లు, స్తంభాలు ఏర్పాటు, మౌలిక వసతులు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దర్శి నియోజకవర్గంలో ఆర్డీఎస్ఎస్ పనుల కోసం రూ.147 కోట్లు మంజూరు చేశామని., ఇందులో రూ.115 కోట్లకు సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయన్నారు. పీఎం కుసుమ్ ద్వారా వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల సౌర విద్యుత్ ను సరఫరా చేస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. పీఎం కుసుమ్ పనులు త్వరలోనే ప్రారభం అవుతాయన్నారు. 11 కేవీ లైన్లకు దగ్గరగా పీఎం కుసుమ్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ప్రభుత్వ భూములు అందుబాటులో లేకపోతే ప్రైవేటు భూములను కౌలుకు తీసుకుని అయినా పీఎం కుసుమ్ సోలార్ ప్లాంట్లను వచ్చే ఏడాదే ప్రారంభిస్తామని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ కనెక్షన్లను ప్రాధాన్యతా క్రమంలో ఇస్తున్నామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లను వ్యవసాయ సీజన్ ప్రారంభం నాటికి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. లో ఓల్టేజ్, అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా కోసం సబ్ స్టేషన్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో వెలిగొండ ప్రాజెక్ట్ కు రూ.500 కోట్లు కేటాయించి పనులు చేయిస్తున్నారని స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్థిక వెసులుబాటును బట్టి కొత్త పెన్షన్ల మంజూరుతో పాటు అవసరమైన వారికి ఇళ్లను కూడా కేటాయిస్తామని మంత్రి గొట్టిపాటి భరోసా ఇచ్చారు. అందరికీ సంక్షేమం అమలు చేస్తూ., రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు కూడా గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావుతో పాటు లబ్ధిదారులు, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

**కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి....**

మల్లంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.11 లక్షల వ్యయంతో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత వడ్లమూడి భూపాల్ ను అభినందిస్తూ., సీఎం చంద్రబాబు పిలుపు మేరకు పి4 లోభాగంగా ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు అవకాశం ఉన్న మరింత మంది ముందుకు రావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటుతో ప్రైవేటుకు ధీటుగా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పలువురు పాల్గొన్నారు.

# ప్రకాశం, మార్కాపురం జిల్లాలలో ప్రమాదాల నివారణకు కార్యాచరణ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 13)



ప్రకాశం, మార్కాపురం జిల్లాలలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ సమగ్రంగా పనిచేస్తోందని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు సహకారంతో 125 కుంభాకార దర్పణాలను, 150 స్ప్రింగ్ పోల్స్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల వ్యాప్తంగా బ్లాక్ స్పాట్లు, గ్రామాల నుంచి మెయిన్ రోడ్లకు వెళ్లే ప్రదేశాలు, ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలు కలిపి మొత్తం 115 ప్రదేశాలను గుర్తించినట్లు తెలిపారు. ఆ ప్రదేశాలలో నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కన్వెక్స్ మిర్రర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. వీటి ద్వారా మలుపుల్లో కనిపించని వాహనాలను ముందుగానే గుర్తించి వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయగలరని, తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు. అదే విధంగా స్ప్రింగ్ పోల్స్‌ను రోడ్డు ఇంజనీరింగ్‌లో భాగంగా ఒంగోలు పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం, నార్త్ బైపాస్, సౌత్ బైపాస్, మంగమూరు జంక్షన్‌లతో కలిపి నాలుగు ప్రధాన జంక్షన్లు వద్ద ఫ్రీ లెఫ్ట్ మార్గాల్లో వాహనదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త నేషనల్ హైవే రోడ్డు పై వాహనదారులు,ప్రజలు రోడ్లపైకి వచ్చేటప్పుడు అవగాహన లేక వేగంగా రావటం ప్రమాదాన్ని గురి కావడం జరుగుతుందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాపం చెందే కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచుతూ, ప్రయాణికుల భద్రత కోసం ప్రతిరోజూ రాత్రి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బస్సుల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్ పాయింట్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, విధి గంటలు, ఆరోగ్య పరిస్థితులను కూడా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేసి, రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రెండు జిల్లాలలో 2500 ఎల్ఈడి బల్బులు గుర్తించి వాటిని ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి. సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేయరాదు. వాహనాలను అతి వేగంగా నడపడం (ఓవర్ స్పీడ్), మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, రాంగ్ రూట్ రావటం, మాడిఫైడ్ సైలెన్సర్లు (పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లు), ఎల్ఈడీ, హై బీమ్ లైట్లు వాడకూడదు. వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు సహకారం అభినందనీయమని, కలెక్టర్‌కి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగదీష్, డిసిఆర్బి సిఐ దేవప్రభాకర్, ఎస్ఐ మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఏప్రిల్ 13)

అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ప్రభుత్వ ధ్యేయం అని, ఆయన ఆశయ సాధనకే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకమని స్పష్టం చేశారు. మహా మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను దేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. కుల వివక్ష, అస్పృశ్యత, మూఢనమ్మకాలపై ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం" అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అంబేద్కర్ కల ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం అని, అణగారిన వర్గాలు గౌరవంగా జీవించాలంటే విద్య, హక్కులు, అవకాశాలు కీలకమని ఆయన చూపించారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ... అంబేద్కర్‌ను తన ఆదర్శంగా భావించారన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అన్న ఆయన మాటలు అంబేద్కర్ స్ఫూర్తి ఫలితమే" అని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేసిందని ఆయన పేర్కొన్నారు. కె.ఆర్. నారాయణను రాష్ట్రపతిగా, బాలయోగిని లోక్సభ స్పీకర్‌గా, ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్‌గా చేయడం వంటి చారిత్రక నిర్ణయాలను ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు.దళిత సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందని తెలిపారు. "చంద్రబాబు నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు, మొబైల్ కోర్టులు, స్పెషల్ కోర్టులు, సబ్ ప్లాన్ నిధుల సమర్థ వినియోగం, దళిత కాలనీల అభివృద్ధి, ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం" అని ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు.అమరావతిలో అంబేద్కర్ సేవలను చిరస్థాయిగా నిలిపేందుకు 125 అడుగుల విగ్రహ నిర్మాణం చేపట్టామని, అయితే వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్మృతివనాన్ని నాశనం చేయడం బాధాకరమని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలను వైసీపీ మంటగలిపిందని విమర్శలు చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం, దళిత సంక్షేమ పథకాలను రద్దు చేయడం దుర్మార్గం అన్నారు. గత ఐదేళ్లలో వేల సంఖ్యలో దళితులపై దాడులు జరిగాయని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను స్వలాభం కోసం దెబ్బతీసిన ప్రభుత్వం వైసీపీదేనని, అంబేద్కర్ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. అంబేద్కర్ గారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, మహద్ చెరువు పోరాటం నుంచి రాజ్యాంగ రచన వరకు ఆయన ప్రతి అడుగు సమానత్వం కోసం సాగిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ మహిళకు గాయాలు



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 13)






మేదరమెట్ల వద్ద ఒంగోలు రోడ్డుపై సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. అద్దంకి నుంచి శ్రీశైలం వెళ్తున్న బస్సును రాంగ్ రూట్‌లో వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో బస్సు అద్దాలు పగిలిపోయాయి. బస్సులో మొత్తం 31 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో కొప్పెరపాడు గ్రామానికి చెందిన, ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి దేవ కుమారి గాయపడ్డారు. ఆమెను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నారు.

# ఏపిజిఇఏ సంఘ సభ్యత్వ నమోదు ప్రారంభించిన జివివి రాఘవరెడ్డి

**ప్రభుత్వ ఉద్యోగులందరిని ఏకతాటిపైకి తేచ్చే లక్ష్యంగా సభ్యత్వ కార్యక్రమం**



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 13)

ప్రభుత్వ ఉద్యోగుల ఐక్యత, సంక్షేమం లక్ష్యంగా బాపట్ల జిల్లా పర్చూరు తాలుకా చిన్నగంజాం మండలం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం(ఏపిజిఇఏ) జిల్లా చైర్మన్ జివివి రాఘవరెడ్డి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘణంగా ప్రారంభిమైంది. దీని ద్వారా జరిగిన కార్యక్రమంలో 100 మందికి పైగ ఉద్యోగులు సంఘనికి మద్దతు తెలియజేసి, సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ జివివి రాఘవరెడ్డి మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె ఆర్ సూర్యనారాయణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ ఆదేశాల మేరకు లాంఛనంగా సభ్యత్య కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులందరిని ఏకతాటి పైకి తేచ్చే లక్ష్యంగా సభ్యత్వ కార్యక్రమం నిర్యహించినట్లు తెలిపారు. ఉద్యోగులు సంఘటిత శక్తిగా మారటం ద్వారా తమ హక్కులు, ఆకాంక్షలను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివివి రాఘవరెడ్డితో పాటు ఏపిజిఇఏ జిల్లా సభ్యులు, తాలుకా సభ్యులు, మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాల కోటయ్య సంఘంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)

ఉలవపాడు మండలం కరేడు సెక్టార్ పరిధిలోని బాలకోటయ్య సంఘం అంగన్వాడి కేంద్రం నందు సోమవారం సిడిపిఓ డి మాధవి లత సూచన మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 8వ పోషణ పక్వాడ ఈ సంవత్సరం థీమ్ జీవితపు మొదటి ఆరు సంవత్సరాలలో పిల్లల మెదడును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయటం, ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు తల్లులకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భధారణ నుండి రెండు సంవత్సరాల వయసు వరకు తల్లి పోషణ మరియు శిశు సంరక్షణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఈ అంజలి, ఏ మార్తమ్మ, ఎన్ సుశీల, తల్లులు పాల్గొన్నారు.


# కరేడు పాఠశాలలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరేడు నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు అధ్యక్షతన జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సదరు కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూలమాల అలంకరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు. చివరిగా విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు స్వీట్స్ అందజేశారు.

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి











**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 13)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్, అన్నా క్యాంటీన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొదటిగా మార్కాపురం జనరల్ హాస్పిటల్ తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రజలకు అందుతున్న సదుపాయాల గురించి ప్రజలను వాకాబు చేశారు. అనంతరం ప్రతి వార్డుకు వెళ్లి రోగులకు అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్లో పనిచేస్తున్న డాక్టర్లతో మాట్లాడి మంగళవారం మధ్యాహ్నం హాస్పిటల్ సిబ్బందితో సమావేశం అవుతానని అన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లిన ఎమ్మెల్యే ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం ఆర్టీసీ డిఎంతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ కి వెళ్లి భోజన వినియోగదారులను భోజనం ఎలా ఉంది ఏమైనా మెరుగుపరచుకోవాలా సూచించాలని అడిగారు. దానికి వినియోగదారులు సమాధానామిస్తూ భోజనం అత్యంత రుచికరంగా శుభ్రంగా ఉందని వి నియోగదారులు అన్నారు. మాత్రం మీడియాతో శాసనసభ్యులు వారు మాట్లాడుతూ భోజనం తృప్తికరంగా ఉందని వినియోగదారులు తెలియజేసారని రూ.5లకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని గత వైసిపి ప్రభుత్వం కుట్రతో అన్న క్యాంటీన్ మూసివేసి కక్ష రాజకీయలకు పాల్పడి ప్రజల పొట్ట కొట్టిందని అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా వారి వెంట మార్కాపురం ఎఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎఫ్ఎల్ఎస్ 2026 సర్వే



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**

దేశవ్యాప్త సర్వేలో భాగంగా ఎఫ్ఎల్ఎస్ 2026 సర్వే ప్రకాశం జిల్లాలోని 15 పాఠశాలల్లో నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా సోమవారం డైట్ విద్యార్థులు (ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్)కు సమావేశం నిర్వహించి, సర్వే నిర్వహణ విధానంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించబడింది. జిల్లా స్థాయిలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌గా పనిచేస్తున్న డైట్ విద్యార్థులకు శాంపిల్ సర్వే ఎలా చేయాలి, డేటా సేకరణ విధానం ఎలా ఉండాలి అనే అంశాలపై సమగ్రంగా వివరించబడింది. ఈ సర్వేలో తెలుగు, ఇంగ్లీషు, గణితం వంటి అంశాలకు సంబంధించిన వివరాలను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ ట్యాబ్లెట్‌లో నమోదు చేయనున్నారు. ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, డీసీఈబి సెక్రటరీ శ్రీనివాసరావు, చీమకుర్తి ఎంఈఓ శివాజీ, ఏఎంఓ నాయక్, బాపట్ల ఏఎంఓ, ఒంగోలు ఎంఈఓ టి కిషోర్ బాబు, తదితరులు పాల్గొని తమ సందేశాలను అందించారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పెట్టడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 13)**

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతినీటి బొట్టును ఒడిసి పట్టడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం జిల్లాలోని నీటిపారుదలశాఖ, ఉపాధి హామీ అధికారులతో పాటు, అన్ని మండల ఎంపీడీవోలతో జల ధార - జల హారతి కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 100 రోజుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. రెండు రోజుల్లో ప్రతి గ్రామంలో చేపట్టబోయే పనులపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులు చేపట్టి నీటి సంరక్షణకు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా అధికారులు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా చర్చించి ఒక ప్రణాళిక బద్ధంగా పనులు చేపడితే కార్యక్రమాన్ని విజయవంతం చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు ఎస్ఈ అబూతలిం, నీటిపారుల శాఖ ఈఈ భాస్కర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేసేది టీడీపీ మాత్రమే ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

**(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 13)**



మత్స్యకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, అందుకే మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా నిలుస్తున్నారని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని చెప్పారు. బీజేపీ-జనసేన-టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. మత్స్యకార భరోసా పథకాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్లు వెల్లడించారు. ఈ నెల 15న అర్హులైన మత్స్యకారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై వైసీపీ నేతలు అపోహలు సృష్టిస్తూ మత్స్యకారుల్లో అయోమయం కలిగిస్తున్నారని ఆరోపించారు. గత ఐదేళ్లలో మత్స్యకారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కేవలం పార్టీ ఉనికిని కాపాడుకోవడానికే వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జువ్వలదిన్నె పర్యటనకు వస్తున్నారన్నారు. జగన్ కార్యక్రమానికి స్థానిక మత్స్యకారుల స్పందన లేకపోవడంతో బయటి కార్యకర్తలను తరలించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి రాజకీయ జిమ్మిక్కులను ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. మత్స్యకారుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని వైసీపీ నేతలకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువనేత నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ మద్దతుతో మత్స్యకార రంగానికి ప్రాధాన్యం పెరిగిందన్నారు. వలలు, పడవలు, ఇంజన్ల కొనుగోలుకు 60 శాతం సబ్సిడీ అందిస్తున్నామని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 80 శాతం వరకు ఆర్థిక సహాయం లభిస్తోందని వివరించారు.జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై వైసీపీ నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగలేదని విమర్శించారు. కేంద్రం నుంచి రూ.288 కోట్ల నిధులు మంజూరైనా, ఐదేళ్లలో హార్బర్ నిర్మాణం పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. రెండు మూడు ఏళ్లలో పూర్తి చేయగలిగే ప్రాజెక్టును కూడా ముందుకు తీసుకెళ్లలేకపోయారని అన్నారు. ఇప్పుడు చెప్పుకోవడానికి ఏమీ లేకపోవడంతోనే జగన్ జువ్వలదిన్నెకు వస్తున్నారని, ప్రజలు వాస్తవాలను గుర్తించి సరైన నిర్ణయం తీసుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# భీమవరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా ప్రపంచ "జ్ఞాన సూర్యుడి" జయంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)**



ప్రపంచ జ్ఞాన సూర్యుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆధునిక భారత పితామహుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జడ్‌పిహెచ్ఎస్ భీమవరం లో ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మేడికొండ భాస్కర్ మాట్లాడుతూ అసమానతలతో కూడిన భారత సామాజిక వ్యవస్థలో ఇబ్బందులు పడుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు, మహిళలకు సాంఘిక సమానత్వం ఆర్థిక సమానత్వం స్వేచ్ఛ సౌభ్రతత్వాలను సాధించి పెట్టడానికి విద్య అనే ఆయుధంతో తన జీవితం చివరి రోజుల వరకు సమత మమతల సమాజం కోసం పోరాడాడని ,ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో విద్యార్థులు అత్యున్నతమైన విద్యా శిఖరాలను చేరుకొని భారత దేశ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు ఉద్బోధించారు.బాబా సాహెబ్ తాను జీవితకాలం సంపాదించిన జ్ఞానాన్ని రంగరించి భారత రాజ్యాంగంగా రూపొందించారని ఆస్ఫూర్తితోనే భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అభివృద్ధి దశలో దూసుకుపోతుందని, కనుక విద్యార్థులు ఉపాధ్యాయులు భారతీయులందరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రపంచంలో ఎవరూ చదవలేనని చదువులు చదివి 32 డిగ్రీలతో ప్రపంచ జ్ఞాన ఖని గా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం ను అత్యున్నతమైన ఐక్యరాజ్యసమితి "నాలెడ్జ్ డే"గా ప్రపంచమంతా జరుపుకోవాలని పిలుపునివ్వడం భారతీయులుగా మనకు గర్వకారణం అని, విద్యార్థులు డాక్టర్ బాబాసాహెబ్ ను స్ఫూర్తిగా తీసుకుని తమ జీవితాలలో విద్యా విలువలు, విద్యా వెలుగులు నింపుకొని భారత దేశంలో సమత మమతలతో కూడిన సామాజిక వ్యవస్థను నెలకొల్పడానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం గౌరవ ప్రధాన ఉపాధ్యాయులు బండి సుబ్బారావు, మేడికొండ భాస్కర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇందు భోజనం అందరూ ఆరగించడంతోఈ కార్యక్రమం ముగిసింది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు దార్ల అంకయ్య , మస్తాన్ వలి, చిట్టిబాబు హేమలత మేడం, సుబ్బారావు మరియు సిబ్బంది హనుమంతరావు బుజ్జయ్య లు పాల్గొనగా కార్యక్రమం ను మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.



## పోషణ పక్వాడ పై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 13)**
మండలంలోని లింగంగుంట, నాగిరెడ్డిపాలెం అంగన్వాడి కేంద్రాలలో సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో పోషణ పక్వాడా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిజ్వానా మాట్లాడుతూ జంక్ ఫుడ్ వలన చిన్నారుల ఎదుగుదల కు కుంటుపడుతుందని, చిరుతిళ్ళు తినడం వలన ఊబకాయం మధు మొహం జీర్ణ సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలను,పాలు పండ్లు ఆకుకూరలు వంటివి తినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్స్ ఎంబిటి పద్మ, సత్య, శైలజ, మానస, రాజ్యలక్ష్మి, రమాదేవి, లక్ష్మీ ప్రశాంతి, రంగ లక్ష్మి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సేజ్ రిఫ్లెక్షన్ పుస్తక ఆవిష్కరణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**
సీనియర్ ప్రొఫెసర్ రాజు మాస్టర్ రచించిన సేజ్ రిఫ్లెక్షన్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ప్రకాశం జిల్లా గ్రంథాలయం నందు జిల్లా గ్రంథాలయం చైర్మన్ ముప్పవరపు సుచిత్ర చౌదరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర ఏపీటిసిఏ అధ్యక్షురాలు ఈవీఎస్ లక్ష్మి, మాంటెస్సోరి విద్యా సంస్థల చైర్మన్ ప్రకాష్, ఆత్మకూరి బ్రహ్మయ్య, శబరినాథ్, పాల్గొన్నారు.

## గిద్దలూరు తాలూకా నూతన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఎన్నిక



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 13)**
గిద్దలూరు పట్టణంలోని స్థానిక ఎన్జీవోహోం లో సోమవారం సాయంత్రం జేఏసీ నూతన కమిటీ ఎన్నిక కోసం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిద్దలూరు తాలూకా జేఏసీ చైర్మన్ గా టి నరేష్ బాబు, కో చైర్మన్, వైస్ చైర్మన్ గా డాక్టర్ మొగ్రి పిచ్చయ్య, సెక్రటరీ జనరల్‌గా యం కాశీ రమణ, ఉపాధ్యక్షులుగా డివి పిచ్చయ్య, టి సుబ్బరాయుడు, బి రాజ గోపాల్‌రెడ్డి, జేయం శివ ప్రసాద్ లను, జాయింట్ సెక్రటరీలుగా డి పుల్లయ్య, పి నాగేశ్వరరావు, యన్ రామకృష్ణలను, ట్రెజరర్ గా యన్ సాయి ప్రసాద్, సభ్యులుగా జి బాల వెంకటేశ్వర్లు, పి రంగారెడ్డి, పాశం ప్రసాద్, యస్ వెంకట శేషు కుమార్, యస్ రంగస్వామి, పిఎస్ నాయక్, యన్‌ఆర్ చంద్ర మోహన్, బి రమేష్ బాబు, చంద్రమోహన్, బి నాగార్జునలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరు 3 సంవత్సరాల పాటు కమిటీ బాధ్యులుగా కొనసాగుతారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కార్యకలాపాలు చేయాల్సి ఉంటుంది. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను పలు సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# జువ్వలదిన్నె అభివృద్ధి పై వైసీపీ నీచ రాజకీయం
# ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఏప్రిల్ 13)**
నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె అభివృద్ధి పై వైసీపీ నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండి పడ్డారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుతో దేశంలోనే తొలి అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్‌గా అభివృద్ధి చెందబోతుందని తెలిపారు. రూ.45 కోట్ల పెట్టుబడితో వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, దేశీయ రక్షణ, సముద్ర సాంకేతిక రంగాలకు ఈ ప్రాజెక్ట్ తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన రంగాల్లో యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని, ఏపీని మారిటైమ్ రోబోటిక్స్ మరియు అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలబెడుతుందని వివరించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపై మాట్లాడుతూ, రూ.288.80 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో హార్బర్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్లు, వేలం హాళ్లు, వలల మరమ్మత్తు యార్డులు, అంతర్గత రహదారులు, విద్యుత్, తాగునీటి సదుపాయాలతో మత్స్యకారులకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ హార్బర్ ద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవనోపాధి మెరుగుపడటంతో పాటు, సంవత్సరానికి సుమారు 41 వేల టన్నుల చేపల దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ పడవలకు సురక్షిత నిల్వ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని, రాష్ట్రానికి మేలు చేసే ప్రతి ప్రాజెక్ట్‌ను రాజకీయాల కోసం అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లలో ఒక హార్బర్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. గతంలో కియా, అమరరాజా, లులూ వంటి సంస్థలను రాష్ట్రం నుంచి తరిమేసిన వైసీపీ ప్రభుత్వం పెట్టుబడులను దూరం చేసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గూగుల్, అర్సెలర్ మిట్టల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వస్తున్నాయని తెలిపారు.

జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టు అభివృద్ధికి అడ్డంకిగా నిలిచింది వైసీపీ పాలననే అని ఆరోపించారు. 2008లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీఓల వల్ల తీరప్రాంత అభివృద్ధి ఆగిపోయిందని, 2014లో చంద్రబాబు నాయుడు ఆ జీఓలను రద్దు చేయడంతోనే హార్బర్, పోర్టుల నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. బ్లూ రివల్యూషన్‌లో భాగంగా కేంద్రం రూ.138 కోట్లు, రాష్ట్రం రూ.150 కోట్లు మంజూరు చేసి మొత్తం రూ.288 కోట్లు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కోసం కేటాయించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో టీడీపీ ప్రభుత్వం, కేంద్ర నాయకులు, ముఖ్యంగా ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కీలక పాత్ర పోషించారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కేవలం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించడం తప్ప పనులు పూర్తి చేయలేదని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి హార్బర్‌ను మత్స్యకారులకు అందించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రైవేటుపరం చేస్తారన్న ప్రచారం పూర్తిగా అసత్యమని ఖండించారు. మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నె పర్యటనపై ప్రశ్నించిన ఎమ్మెల్యే ఏలూరి, రాష్ట్రానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ ఒక్కటీ సాధించని ఆయనకు ఇక్కడికి రావడానికి నైతిక హక్కు లేదని విమర్శించారు. ముందుగా గతంలో తీసుకున్న నిర్ణయాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మొత్తానికి, జువ్వలదిన్నెను అభివృద్ధి పథంలో నిలబెట్టి మత్స్యకారుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించాలి

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 74 ఫిర్యాదులు
### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**
ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా, ప్రతి ఫిర్యాదును సమగ్రంగా, సమర్థవంతంగా పరిశీలించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)" కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల వ్రాతపూర్వక వినతులను జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో ఫిర్యాదుదారుల వివరాలు తెలియజేసి, తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొని భాధితులకు న్యాయం అందించాలని, జవాబుదారీతనంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వారిలో వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్నవారు కూడా ఉంటారని గుర్తించిన జిల్లా ఎస్పీ గారు, అటువంటి వారికి మర్యాదపూర్వకంగా స్పందించి వారి సమస్యలను శ్రద్ధగా విని, సత్వర న్యాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే సంఘటన స్థలాన్ని సందర్శించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, అత్తరింటి వేదింపులు,ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలు, చీటింగ్ మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగదీష్, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.




## మూడో రోజుకు చేరిన నిరాహార దీక్ష దీక్షకు మద్దతు తెలిపిన బీసీ సంఘాల నాయకులు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**
139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసరావు చేపట్టిన నిరాహార దీక్ష మూడో రోజుకు చేరింది. మూడో రోజు దీక్షకు మద్దతుగా బీసీ సంఘం నాయకులు, అఖిలభారత బహుజన సమాజ్ పార్టీ నాయకులు, ఎంఆర్పిఎస్ నాయకులు, ఓపిడిఆర్ నాయకులు మద్దతు ప్రకటించారు. న్యాయమైన బీసీల సమస్యల పై మంగళగిరిలో రామచంద్ర యాదవ్, ఒంగోలులో మిరియం శ్రీనివాసులు చేస్తున్న నిరాహార దీక్ష పై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. వారికి ఎలాంటి ప్రాణ హాని జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఈ నాటి ముఖ్యమంత్రి బహిరంగ సభలో చెప్పినటువంటి ఐదు డిమాండ్ల పై కాలయాపన చేయటం ఏమిటని ప్రశ్నించారు. నూటికి 50 శాతంగా ఉన్న బీసీలు అన్ని రాజకీయ పార్టీలకు కళ్ళు లాంటి వారిన్నారు. అలాంటి కులాల పై ఎందుకు ప్రభుత్వాలు పక్షపాతం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సల్ల హరి, టి వెంకటస్వామి, చావలి సుధాకర్, ఆనంద్ మాదిగ, రిటైర్డ్ ఎమ్మార్వో పేరయ్య, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# బాధల్లో ఉన్నవారికి భోజన భరోసా
# స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆదర్శం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 13)**
కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పేద రోగులు, వారి బంధువులు మరియు ఆహార వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి ఉచిత భోజన వసతి కల్పించి ఆపన్నహస్తం అందజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి కుటుంబ సభ్యులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, అనాధలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ట్రస్ట్ సభ్యులు స్వయంగా వండిన భోజనం పంపిణీ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, పేదవారికి ఆహారం అందించడం ద్వారా కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిదని తెలిపారు. "మనము చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశను నింపుతుంది. ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ మరెందరికో ఉపశమనం కలిగించడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది రోగులు, వారి బంధువులు, పేదలు ఉపశమనం పొందుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మీరా మొహిద్దీన్, కిషోర్ బాబు, ఖాసీం పీరా, మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్ అధినయమ్
# నారీ శక్తికి పట్టం కడదాం రండి..!!

## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 13)**

ఏప్రిల్ 16 వ తేదీ నుండి మూడు రోజుల పాటు జరుగునున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో " నారీ శక్తి అధినియమ్ బిల్లు " (చట్టసభలలో మహిళలకు 33% శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు) ప్రవేశపెట్టబోతున్నట్లు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక ఎన్‌జిఓ హోం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ బిల్లు చారిత్రాత్మకమైన చట్టమన్నారు. మన దేశ జనాభాలో 50 శాతం పైన మహిళలు ఉన్నప్పటికీ ప్రస్తుతం పార్లమెంటులో కేవలం 14% శాతం



మాత్రమే మహిళా పార్లమెంటు సభ్యులు ఉన్నారని, చట్టసభలలో మహిళల అధిక సంఖ్యలో ఉండడానికి గాను మాజీ ప్రధానమంత్రి దేవగౌడ టైమ్‌లో ఒక పర్యాయం, బిజెపి 23.08.2023న మరోసారి పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పటికీ అప్పుడు రాజకీయ పార్టీల సరైన మద్దతు లేక ఆమోదం పొందలేక పోయిందన్నారు. ఈ నెల 16వ తేది నుంచి 3 రోజుల పాటు జరుగు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో 33% శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టుతున్నారని, ఈ శుభ తరుణంలో ఈ బిల్లును ఆమోదించడానికి రాజకీయాలకు అతీతంగా పార్లమెంటులో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు, అన్ని పక్షాలకు చెందిన మొత్తం పార్లమెంటు సభ్యులు చారిత్రాత్మకమైన బిల్లుకు మద్దతు ఇచ్చి ఆమోదించాలని కోరారు. ఈ బిల్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిరకాల స్వప్నమని, యావత్ భారత దేశ మహిళల యొక్క చిరకాల వాంఛ అన్నారు. భారతదేశం ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకున్నదని, ఈ దేశానికి 1947 స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి 2047 నాటికి 100 సంవత్సరాలు పూర్తవుతుందని, అప్పటికి మన వికసితభారత్ లక్ష్యాన్ని మహిళా సాధికారతను సాధించడానికి నారి శక్తి వందన్ అధినియమ్ 33% శాతం





మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొంది చట్టం అయితే ఈ దేశంలో ఉండే మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 2029 తదుపరి జరుగు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో మన మహిళా సోదరీ, సోదరీమణులు,మన ఆడబిడ్డలు మన దేశంలో ఉన్న చట్టసభలలో 33% శాతం మంది మహిళలు ప్రాతినిధ్య వహించే గొప్ప అవకాశం, చిరకాల స్వప్నం నేరవేరుతున్న ఈ శుభ సందర్భంగా మన దేశ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, భారత పార్లమెంటు ఉభయ సభలలో ఉన్న మొత్తం (అన్ని పక్షాల) పార్లమెంటు సభ్యులు, యావత్ భారతదేశంలో ఉన్న మహిళలు పార్లమెంటు సభ్యులు, దేశంలో ఉన్న మహిళా శిరోమణులు, యావత్ భారత దేశ ప్రజలు సంపూర్ణ, నైతిక మద్దతు ఇవ్వాలని వినమ్ర పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల జనసేన పార్టీ నాయకురాలు, పొదిలి డైరెక్టర్, న్యాయవాది ఇనగంటి శైలజ, పొదిలి డైరెక్టర్ పువ్వాడ నారాయణమ్మ, లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ అధినేత వరికూటి శిరీష, నేలటూరి శైలజ , పొదిలి మాజీ ఏఎంసి డైరెక్టర్ కిరణ్మయి, కాలేజీ లెక్చరర్ హమీద, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరు రామయ్య, పొదిలి శివాలయం డైరెక్టర్ నూతక్కి నాగేశ్వరరావు, ఎస్‌కె చిన్న భాష , భార్గవ నాయుడు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీధర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**

సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు మహిళ పోలీస్ స్టేషన్ కు నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పి శ్రీధర్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి జిల్లా ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళా, పిల్లలు సంబంధిత కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)**

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డి సుజాత సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సుజాత మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రూప కర్త మాత్రమే కాదని సమాజ సమానత్వం కోసం పోరాడిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు డాక్టర్ కుమార్ మాట్లాడుతూ అద్భుతమైన కృషితో సాధించింది ఈ ప్రపంచంలో మరొకటి లేదని నమ్మిన మహనీయుడు అని ఆ ప్రకారమే రాజ్యాంగంను రాసి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ అయ్యాడన్నారు. మహిళా సాధికారత కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారని కొనియాడారు. రసాయణ శాస్త్ర అధ్యాపకులు జి కిషోర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజ మార్పుకు కేవలం విద్య మాత్రమే అని బలంగా నమ్మారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ పై సమీక్ష



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**

జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ధాన్యం సేకరణ పై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల ద్వారా సాగు చేయబడిన ధాన్యం రకాలు వాటి దిగుబడి వివరాలను గూర్చి సమీక్షించారు. రబి 2025-26 సంవత్సరమునకు గాని రైతులు 81 421 ఎకరాలలో వరి పంటను సాగు చేశారని,201251 మెట్రిక్ టన్ను ల ధాన్యం దిగుబడిగా వచ్చిందని తెలిపినారు. ఇప్పటివరకు ఐదు మండలాలలో ఏడు క్లస్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 514 మెట్రిక్ట్ ధాన్యాన్ని 26 మంది రైతుల వద్ద నుండి సేకరించి అనుసంధానించబడిన రైస్ మిల్లులకు రవాణా చేయటం జరిగినది. వ్యవసాయ శాఖ అధికారులు స్పందిస్తూ ప్రకాశం జిల్లాలో రైతులు అధిక మొత్తంలో సన్న రకాల వంగడాలు సాగు చేశారని అందులో ఎక్కువ భాగము బహిరంగ మార్కెట్లో విక్రయించుకొంటారని, ఎంటీయు1271, ఎంటీయు 1262 రకాలు కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుటకు రైతులు మొగ్గు చూపుతున్నారని తెలిపినారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది రైతులతో సమావేశాలు ఏర్పరచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలు గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 39 ఫిర్యాదులు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 13)**

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో "మీ కోసం" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు తన కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను విని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ సంబంధిత, ఆన్‌లైన్ మోసాలు, భూ వివాదాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఫిర్యాదిదారులు స్వేచ్ఛగా విన్నవించారు. ఫిర్యాదిదారుల సమస్యలను సవివరంగా విని, సానుకూలంగా స్పందించిన అధికారులు చట్టపరమైన విధానాల ద్వారా త్వరితగతిన న్యాయం అందిస్తామని భరోసా కల్పించారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో మాట్లాడించి, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మీకోసం కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సత్వరంగా పరిష్కరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సీఐ సుబ్బారావు, పామూరు సీఐ వినోద్ కుమార్, కంభం సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ అర్జీలు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా అధికారులు పనిచేయాలి

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, ఏప్రిల్ 13)**

గ్రీవెన్స్ అర్జీలు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా అధికారులు పనిచేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశించారు. గుడ్లూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 31 శాఖల అధికారులకు గాను 8 మంది మాత్రమే హాజరు కావడం పై ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి తప్పనిసరిగా గ్రీవెన్స్ కు హాజరు కావాలన్నారు. శాఖల వారీగా, గత 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న అర్జీలను నాగేశ్వరరావు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను ప్రత్యేకంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే కారణంగా రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు. ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి పెట్టిందన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.





# డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం ఏర్పాటు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

ఈగల్ ఐజిపి అ కే రవికృష్ణ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఉత్తర్వులు మేరకు, డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంను నాగార్జున డిగ్రీ కాలేజీ ఒంగోలులో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్, ఈగల్ నోడల్ ఆఫీసర్ అయిన యు సుధాకర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ షేక్ మహబూబ్ బాషా, కాలేజీ ప్రిన్సిపాల్ యోగయ్య చౌదరి, ప్రకాశం జిల్లా ఈగల్ టీం సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని తెలియజేస్తూ ఈ డ్రగ్స్ విద్యార్థులకు ఏ విధముగా అలవాటు అవుతున్నది వారికి తెలియకుండానే ఈ యొక్క మాదకద్రవ్యాల్లో చిక్కుకుంటున్నది, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా జ్ఞాపకశక్తి తగ్గడం, ఆందోళన , అడిక్షన్ వల్ల యువత భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వివరించారు. చట్టపరమైన చర్యలు: భారతదేశంలో గంజాయిని, డ్రగ్స్ కలిగి ఉండటం, అమ్మడం, కొనటము, రవాణా చేయటం, వినియోగించడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల విద్యార్థుల కెరీర్ మరియు పాస్‌పోర్ట్ వంటి విషయాల్లో ఎదురయ్యే ఇబ్బందుల గురించి హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ అధికారి షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివరలో విద్యార్థులందరితో గంజాయికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. “మేము గంజాయి వాడబోమని, అక్రమ రవాణాకు సహకరించబోమని, గంజాయి రహిత సమాజం కోసం కృషి చేస్తామని” విద్యార్థులు ఏకగ్రీవంగా ప్రమాణం చేశారు. మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలియజేయాలని కోరారు. తెలియపరిచిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## నిబంధనలు మీరితే జైలుకే ఎస్ఐ రాజేష్ హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 13)

రోడ్డు నిబంధనల ఉల్లంఘనదారుల పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారి విషయంలో ఇక పై ఎలాంటి మినహాయింపులు ఉండవని, దొరికితే నేరుగా జైలుకు పంపుతామని పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ ఘాటుగా హెచ్చరించారు. పెద్ద బస్టాండ్‌లో వాహన తనిఖీల్లో భాగంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. కేవలం జరిమానాతో వదిలి పెట్టే రోజులు పోయాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే కౌన్సెలింగ్‌తో పాటు నేరుగా రిమాండ్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. లేని పక్షంలో జరిమానాలు తప్పవన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ రాజేష్ కోరారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంభంలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి ఘన స్వాగతం





(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 13)

గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం పట్టణంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన చలివేంద్రం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్‌కే నాసర్ వలి తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ని సాదరంగా ఆహ్వానించి గౌరవించారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం హర్షధ్వానాలతో మార్మోగింది. చలివేంద్రం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ప్రజలకు తాగునీరు అందించడం ఎంతో సేవాత్మక కార్యక్రమమని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే రాజకీయ నాయకుల ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టీఎన్ఎస్ఎఫ్ కంభం మండల అధ్యక్షులు గౌస్ యువతతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కంభం పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. స్థానిక ప్రజలు నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## ఐరన్ వోర్ ఇనుప ఖనిజాల నిక్షేపాలను జిందాల్ కార్పోరేట్ సంస్థకు అప్పగించడం తగదు

### సిపిఎం ఉలవపాడు, వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)

సిపిఎం ఉలవపాడు, వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ సమావేశం దువ్వూరి జాన్ అధ్యక్షతన సోమవారం కందుకూరులో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం. రమేష్ పాల్గొని మాట్లాడారు. వలేటివారిపాలెం మండలం లోని అయ్యవారిపల్లి వద్ద కొండలలో ఉన్న సహజ సంపద అయిన ఐరన్ వోర్ నిక్షేపాలను జిందాల్ అనే కార్పొరేట్ కంపేని కి ఇవ్వటం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వమే వీటిని నిర్వహించాలని, సహజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యం రమేష్ కోరారు. వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి, చుండి, మాలకొండ, లింగసముద్రంలోని ఎర్రారెడ్డిపాలెం కొండలలో ఉన్న మ్యాగ్నటైట్ ఇనుప ముడి ఖనిజాన్ని, గనులను విశాఖ స్టీల్ ప్లాంట్ కి కేటాయించాలని, ప్రభుత్వమే నోటిఫికేషన్ వేయాలని కోరారు. వలేటివారిపాలెం లింగసముద్రం ప్రాంతాలను యువతకి తద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయని, కార్పొరేట్ సంస్థ అయినా జిందాల్ అప్ప చెప్పడం వలన నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సమీకరించి రాబోయే కాలంలో ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో వలేటివారిపాలెం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, కమిటీ సభ్యులు ఎస్‌డి గౌస్ భాషా, కత్తి సుజాత, ఏలూరి నాగార్జున, సాదు చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## 15న జలధార అవగాహన కార్యక్రమం నిర్వహణకు కలెక్టర్ ఆదేశాలు




(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 13)

జిల్లాలో నీటి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ నెల 15న ‘జలధార’ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బద్వేలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి బద్వేలు ఆర్డీవో కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ‘జలధార.. నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత’ అమలు ప్రణాళికపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి భద్రతను ప్రతి ఒక్కరూ సమిష్టి బాధ్యతగా భావించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. సాగునీటి సంఘాలు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. జలధార కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో జల చిత్రపటం ఆవిష్కరించి, గ్రామస్తులందరినీ భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని చెరువులు, కాలువలు, ఫీడ్ ఛానెల్స్ వంటి నీటి వనరుల వివరాలను రాంగోలి రూపంలో ప్రదర్శిస్తూ అవగాహన కల్పించాలని చెప్పారు. భూగర్భజల శాఖ అందించే వాటర్ ఆడిట్ నివేదిక ఆధారంగా గ్రామ సచివాలయంలో విలేజ్ టెక్నికల్ అసిస్టెంట్ల సహాయంతో జల వనరుల మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే రైతులు, సాగునీటి సంఘాలు కలిసి నీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, సూక్ష్మ సేద్యం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. సాగునీటి సంఘాలను బలోపేతం చేయడం, భూగర్భ జలాల పెంపుదల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్‌తో పాటు డ్వామా, డీఆర్డీఏ, భూగర్భజల, మైనర్ ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండలాల నుంచి కూడా సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## నేడు ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

### మండల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఏప్రిల్ 13)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నేడు (ఏప్రిల్ 14) మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంప్ కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్, రక్త పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించనున్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉచిత శస్త్రచికిత్సలు కూడా అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్ ముగింపు

ఏ గ్రేడ్‌తో విద్యా ప్రస్థానంలో మరో మైలురాయి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 13)

స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) విద్యా ప్రమాణాల పరంగా మరో ఘనతను సాధించింది. ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల 11, 13 తేదీల్లో కళాశాలలో నిర్వహించిన అకడమిక్ ఆడిట్ విజయవంతంగా పూర్తయింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ సమక్షంలో జరిగిన ఈ సమగ్ర తనిఖీల్లో కళాశాల తన అత్యుత్తమ పనితీరును చాటుకుని ఏ గ్రేడ్‌ను కైవసం చేసుకుంది. ఈ ఆడిట్ నిర్వహణ కోసం విచ్చేసిన అకడమిక్ అడ్వైజర్ల బృందంలో గుంటూరు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ మల్లికార్జున, రేపల్లె ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ నరసయ్య, ఒంగోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ కుసుమ కుమారి సభ్యులుగా వ్యవహరించారు. రెండు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో అడ్వైజర్ల బృందం కళాశాలలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రధానంగా కళాశాలలోని మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలల పనితీరు, లైబ్రరీ వనరులు, విద్యార్థుల విద్యా ప్రగతికి సంబంధించిన రికార్డులను వారు తనిఖీ చేశారు. బోధనతో పాటు పర్యావరణ పరిరక్షణలో కళాశాల చూపుతున్న చొరవను అడ్వైజర్లు ప్రత్యేకంగా అభినందించారు. ప్రాంగణంలోని మియావాకి ఫారెస్ట్ ప్రాజెక్ట్ , ఇతర గ్రీన్ ప్రాజెక్టులను సందర్శించిన బృందం, హరిత క్యాంపస్‌గా తీర్చిదిద్దడంలో యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. అన్ని విభాగాల సమన్వయం, రికార్డుల నిర్వహణ , విద్యా ప్రణాళిక అమలు తీరును ప్రాతిపదికగా తీసుకుని కళాశాలకు అత్యుత్తమమైన ఏ గ్రేడ్‌ను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవి శ్రీహరితో పాటు అన్ని విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఈ ఆడిట్ ప్రక్రియలో భాగస్వాములై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ అకడమిక్ ఆడిట్‌లో ఏ గ్రేడ్ లభించడం కళాశాల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపు అని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మురుగు నీటిలోనే ప్రయాణం

## తాడివారిపల్లిలో నరకప్రాయంగా మారిన వీధులు
## అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం
## పసిపిల్లల పాట్లు చూసి చలించిపోతున్న బాటసారులు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 13)

ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా ఆ గ్రామంలోని సమస్య మాత్రం మారడం లేదు. అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ, కనీసం నడవడానికి రోడ్డు కూడా లేని దుస్థితిలో తర్లుపాడు మండలం తాడివారిపల్లి గ్రామస్థులు కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామంలోని జెండా చెట్టు అరుగు వీధిలో సిసి రోడ్డుపై మురుగు నీరు చెరువును తలపిస్తోంది.

**హృదయ విదారకంగా చిన్నారుల పరిస్థితి**

మురుగు నీరు రోడ్డుపైనే నిలిచిపోవడంతో అటుగా వెళ్లే ప్రజలు, ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇటీవల ఒక చిన్నారి పాఠశాల నుండి ఇంటికి వస్తూ, మురుగు నీటిలో అడుగు వేయలేక, పక్కనే ఉన్న అరుగుల వెంబడి రాళ్లపై అతి కష్టం మీద నడుస్తూ వెళ్తున్న దృశ్యం చూసేవారి హృదయాలను కలచివేసింది. నిత్యం పదుల సంఖ్యలో విద్యార్థులు ఇదే మురుగు నీటిలో ప్రయాణిస్తూ అనారోగ్యాల బారిన పడుతున్నారు.

**దుర్గంధం, దోమల ముప్పు :**

నిలిచిన మురుగు నీటి వల్ల వీధంతా కంపు కొడుతోంది. దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. వేసవిలోనే ఇలా ఉంటే..: ప్రస్తుతం వేసవి కాలంలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, ఇక వర్షాకాలంలో ఈ వీధులు ఏ స్థాయి నరకాన్ని చూపిస్తాయోనని ప్రజలు భయపడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా అందని పరిష్కారం: ఈ సమస్య ఒక్క రోజుది కాదు, గత కొన్ని ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా, వినతులు సమర్పించినా ఫలితం మాత్రం శూన్యమని ప్రజలు వాపోతున్నారు.

**బాటసారుల ఆవేదన:**

రోడ్డుపై నడవాలంటేనే భయం వేస్తోంది. మురుగు నీటిపైనే అడుగులు వేయాల్సిన పరిస్థితి. అధికారులు వచ్చి చూస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. మా పిల్లలు రోజూ ఈ మురికిలోనే వెళ్లాలా?" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులారా.. ఇకనైనా స్పందించండి!**

తాడివారిపల్లి గ్రామంలోని జెండా చెట్టు అరుగు వీధి సమస్యను అధికారులు ఇప్పటికైనా సీరియస్ గా తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, మురుగు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల "చోద్యం" వీడి, తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ఉలవపాడు అంగన్వాడీ కేంద్రంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)

మండల కేంద్రమైన ఉలవపాడు లోని ఎంపీడీవో ఆఫీసు పక్కన ఉన్న ఎస్టీ కాలనీ లోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ కే .రమాదేవి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం మీటింగ్ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈవోపీఆర్డి, ఏవో, ఎంఈఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం 0 నుండి 2 సంవత్సరాల పిల్లలు మెదడు అభివృద్ధి, పిల్లలకు ఫోను దూరంగా ఉంచడం దానివల్ల జరిగే ప్రమాదం గురించి ఈ పి ఆర్ డి ఓ శ్రీనివాస రావు తెలియజేశారు. గవర్నమెంట్ వారు ఇచ్చే పోషకాహారం గురించి, టీకాలు గురించి, గర్భిణీలు ఎలాంటి ఆహారం ఆసుపత్రి డెలివరీ గురించి వివరించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఆధార్ కార్డుల గురించి, స్కూల్ జాయినింగ్ గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. మహిళా పోలీస్ మాట్లాడుతూ ఆడవారు ఎలాంటి ఆహారం, ఆస్పత్రిలో ఇచ్చే మందులు పిల్లల సంరక్షణ గురించి నారి శక్తి లా ఆడవారు ఎలా ఉండాలని వివరించారు. జంక్ ఫుడ్ తినటం వలన నష్టాల గురించి, ఫోన్ ఇస్తే వచ్చే నష్టాల గురించి, పిల్లల దృష్టి భావం క్యాన్సర్ ఎలా వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఎన్., మాధవి, ఈవోపీఆర్డీవో శ్రీనివాసులు, ఏఓ సిహెచ్ రవి ప్రసాద్, ఎంఈఓ రమణయ్య, టైపిస్ట్ గురుదేవి పాల్గొన్నారు.

# బసవన్నపాలెం గ్రామంలో అంబేడ్కర్ జయంతి





(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఏప్రిల్ 13)

135వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, జై భీమ్ యూత్, బసవన్నపాలెం ఆధ్వర్యంలో బసవన్నపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు ప్రశంసనీయంగా నిలిచాయి. ఎయిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది. ఎయిమ్స్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనలు సమాజంలో సమానత్వం, విద్య మరియు హక్కుల కోసం మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. ఆయన చూపిన దారిలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో 200 మంది పాల్గొనడం చాలా గొప్ప విషయమన్నారు, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన జై భీమ్ యూత్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం (బ్లడ్ డొనేషన్ క్యాంపు), కంటి పరీక్ష శిబిరం కూడా విజయవంతంగా నిర్వహించబడ్డాయి. గ్రామ యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి ప్రాణదానం చేశారు. కంటి పరీక్ష శిబిరం ద్వారా అనేక మంది తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అదేవిధంగా బటర్ మిల్క్ పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ ప్రజలకు సేవలు అందించారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జై భీమ్ యూత్ సభ్యులు, వైద్య బృందం మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ పోషక ఆహారం తీసుకోవాలి

## మర్రిపూడి ఎస్సీ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ పై సదస్సు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఏప్రిల్ 13)

మండల కేంద్రమైన మర్రిపూడి సచివాలయం పరిధిలో జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్సీ అంగన్వాడి కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయవద్దని వారు తల్లులకు సూచనలు ఇచ్చారు, 0 నుండి ఆరు సంవత్సరాల చిన్నారులకు జంక్ ఫుడ్ ఆహార పదార్థాలు పై కూడా అవగాహన కల్పించారు. గర్భిణీలు బాలింతలు పిల్లల కోసం స్థానికంగా లభ్యమయ్యే పోషక ఆహార వంటకాలను తయారుచేసి పెట్టాలని తల్లులకు వివరించారు. పిల్లలను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కెపి హైమావతి, సుధేష్ణ, కామేశ్వరి, వెంకట నరసమ్మ, కేజీయమ్మ, ఏఎన్ఎం పుణ్యవతి, ఆశా వర్కర్ రజిత, అంగన్వాడి ఆయా దిబోర, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జూనియర్ హాకీ బాలికల జట్టు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, ఏప్రిల్ 13)

రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా జూనియర్ హాకీ బాలికల జట్టు ఎంపిక సోమవారం సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు, జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారితో జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కార్యదర్శి ఏ సుందరరామిరెడ్డి ఆధ్వర్యంలో కే వనజ, టి రవికుమార్, పి రవి ఎంపికలను పర్యవేక్షించారు. ఎంపికైన జట్టు ఈ నెల 16, 17, 18 తేదీలలో చిత్తూరు జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి ఏ సుందర్ రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం హనుమచారి, టీచర్స్ రామాంజనేయులు, వెంకటేశ్వర్‌రెడ్డి, పీడీలు కౌసల్య, చంద్రశేఖర్, వెంకట్రావు పాల్గొన్నారని హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ తిరుమల శెట్టి రవికుమార్ తెలియజేశారు.

# బల్లిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 13)

కనిగిరి మండలం బల్లిపల్లి అంగనవాడి కేంద్రం నందు 8వ పోషణ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా సూపర్ డాడీ పేరుతో పురుషులకు వంటల పోటీలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించబడినవి. మొదటగా పురుషులచే స్థానిక పదార్థాలతో కిచిడి తయారు చేసి పిల్లలకు అందజేసారు. పార్వతి మాట్లాడుతూ పురుషులు ఇంటి పనులు, పోషకాహారం తయారీలోనూ, తల్లిపాలను ప్రోత్సహించుటలో, ఆసుపత్రికి పరీక్షల కొరకు భార్యలతో వెళ్ళడం, పిల్లలతో ఆట,పాట ,కథలతో గడుపుటకు సమయాన్ని కేటాయించడంలోనూ, మహిళలకు సహకరించే బాధ్యతలను తీసుకోవాలని, పురుషుల భాగస్వామ్యం పై అవగాహన కలిగించడమైనది. తదుపరి తల్లిదండ్రుల చేత ప్రతిజ్ఞ చేయించి ,పోషణ పక్వాడా పై అవగాహన ర్యాలీ నిర్వహించడ మైనది. కార్యక్రమంలో పురుషులు, తల్లిదండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయులు ఆదిరెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు షర్మిల, అరుణ పాల్గొన్నారు.



# నారీశక్తి వందన్ అధినియమ్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

నారీశక్తి వందన్ అధినియమ్ కార్యక్రమం బీఏ అండ్ కేఆర్ ఫార్మసీ కాలేజ్ క్యాంపస్‌లో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి మార్గదర్శకత్వంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ హెచ్ఓడి పి కవిత మాట్లాడుతూ కార్యక్రమంలో భాగస్వాములవడం ఎంతో ఆనందంగా ఉంది. మహిళల సాధికారత, సమానత్వం, గౌరవం కోసం తీసుకున్న ఈ అధినియమం ఎంతో ప్రాముఖ్యమైనది. మహిళలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను నిరూపిస్తూ సమాజ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. విద్య, ఆత్మవిశ్వాసం, స్వావలంబన ఈ మూడు అంశాలు మహిళలను మరింత శక్తివంతంగా మారుస్తాయి. ఈ కార్యక్రమం ద్వారా మనందరం మహిళల హక్కులు, అవకాశాలపై మరింత అవగాహన పొందడం అవసరం. ప్రత్యేకంగా మన విద్యార్థినులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో నాయకులుగా ఎదగాలని నేను కోరుకుంటున్నాను. సమానత్వం ఉన్న సమాజం నిర్మించడానికి మనమంతా కలసి పనిచేయాలి. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు జివి సుబ్బమ్మ, ఐ సాయిచరిత, పి లావణ్య, పి సంతోష్, ఎస్కె షమీర్, టి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# ఆటో వారు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

## అర్బన్ సిఐ రామకృష్ణ





**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 13)**

వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలు పాటించాలని అర్బన్ సీఐ రామకృష్ణ అన్నారు, సోమవారం సాయంత్రం నెల్లూరు రోడ్డు లో విస్తృతంగా అర్బన్ సీఐ రామకృష్ణ వివాహనాల తనిఖీ చేపట్టారు. ఓవర్ లోడుతో వెళ్తున్న ఆటోను ఆపి అందులో ఉన్న ప్యాసింజర్ ని దింపి ఆటో డ్రైవర్ కు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం సిఐ రామకృష్ణ మాట్లాడుతూ వాహనాలు తోలే ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. టూవీలర్ వాహనాలలో వెళ్లే వాహనదారులు నాణ్యమైన హెల్మెట్‌ను ధరించి వాహనాలు నడపడం వలన ప్రాణాప్రాయం నుండి తప్పించుకోవచ్చు అన్నారు. అలాగే కార్లు ఇతరత్రా వాహనాలు తోలే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఓవర్ ట్రాక్ చేయడం లాంటివి చేయడం వలన ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. కావున వాహనదారులు ప్రతి ఒక్కరు పోలీస్ నిబంధనలు పాటించి అతివేగాన్ని తగ్గించి నెమ్మదిగా వాహనాలు వెళ్లడం వలన సురక్షితంగా గమ్యం చేరుకోగలుగుతారని వాహనాల తనిఖీలో పలువురు వాహనదారులకు సిఐ రామకృష్ణ తెలియజేశారు. అనంతరం పత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేష్ హోంగార్డు లక్ష్మీనారాయణ పలువురు పాల్గొన్నారు.

# బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నియామకం





**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 13)**



బద్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతి కుమార్, టిడిపి నాయకులు షేక్ జహంగీర్ భాష లను నియమించారు. సోమవారం స్థానిక సీమాశీక్ ప్రభుత్వ ఆసుపత్రిలో వారు పలువురు డాక్టర్స్ హాస్పిటల్స్ సూపర్డెంట్ ను కలిశారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా ఎంపిక అయినవారికీ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ మహేష్, డాక్టర్ ప్రత్యూష మరియు పలువురు ఆసుపత్రి సిబ్బంది వారిని సాధర్వంగ ఆహ్వానం పలికి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ క్రాంతి కుమార్, షేక్ జహంగీర్ భాషాలు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంత ప్రజలకు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం డాక్టర్ క్రాంతి కుమార్, జహంగీర్ భాషలకు పట్టణంలో పలువురు డాక్టర్లు, నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)**

మండల కేంద్రమైన ఉలవపాడు న్యూ ఎస్సీ కాలనీ ఉలవపాడు సెక్టార్ 4 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సిడిపిఓ డి మాధవి లత ఆదేశాల మేరకు అంగన్వాడి కార్యకర్త కె. కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి పిల్లలు చేత కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు 5 అంగన్వాడీ కార్యకర్త జె ప్రవీణ, కొల్లూరుపాడు 3 అంగన్వాడీ కార్యకర్త ఎస్ గీత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

## ఏపీవో గాయత్రి లక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 13)**

మండలంలోని ఉపాధి కూలీలందరూ ప్రభుత్వం కల్పిస్తున్న వందరోజుల ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో గాయత్రి లక్ష్మి సూచించారు. కొంతమంది కూలీలు డబ్బులు పడవని అపోహలో ఉన్నారని, అలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆమె తెలిపారు. కొలతల ప్రకారం పని పూర్తి చేస్తే రోజుకు రూ.307 వరకు కూలి లభిస్తుందని వివరించారు. ఉదయం 6 గంటల నుంచే ఉపాధి పనులు ప్రారంభమవుతాయని, కూలీలు సమయానికి హాజరుకావాలని సూచించారు. ఉపాధి పనుల సమయంలో రెండు సార్లు కూలీల ఫోటోలను యాప్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని, పని ప్రారంభంలో ఒకసారి, నాలుగు గంటల తర్వాత మరోసారి ఫోటో అప్లోడ్ చేయాలని చెప్పారు. జాబ్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే ఒక్కరోజులోనే జాబ్ కార్డు మంజూరు చేస్తామని గాయత్రి లక్ష్మి వెల్లడించారు. ఈ విషయాలను కూలీలందరూ గమనించి ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

# మార్కాపురం జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మీర్జేపేట విద్యార్థిని ఘనత



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 13)**

మండల పరిధిలోని మీర్జేపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని కేతబోయిన అనంతలక్ష్మి జిల్లా స్థాయిలో తన ప్రతిభను చాటుకుంది. సోమవారం జరిగిన మార్కాపురం జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో అనంతలక్ష్మి తృతీయ బహుమతి సాధించి పాఠశాల, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చింది. విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల పాఠశాలప్రధానోపాధ్యాయులు పిన్నిక శ్రీహరి చక్రవర్తి ఉపాధ్యాయులు బొప్పరాజు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. అనంతలక్ష్మిని ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రత్యేక శిక్షణతో రాణిస్తున్న విద్యార్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు బొప్పరాజు శ్రీనివాసులుని గ్రామస్థులు, విద్యావేత్తలు కొనియాడారు. గతంలో కూడా విద్యార్థులకు 100 పద్యాలు ధారాళంగా చెప్పడం, 100 మంది కౌరవుల పేర్లను వరుస క్రమంలో చెప్పేలా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆయన ప్రత్యేక కృషి చేశారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఇటువంటి జ్ఞాపకశక్తి మరియు సృజనాత్మక పోటీలపై ఆసక్తి కలిగించడం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫెస్టివల్ కాంపిటీషన్ ఎగ్జిబిషన్ ఎక్స్ పో పోటీలకు హాజరు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)**

ఆంధ్రప్రదేశ్ క్రియేషన్ కల్చరల్ కమిషన్, క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గుంటూరులో జరిగిన ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫెస్టివల్ కాంపిటీషన్ ఎగ్జిబిషన్ ఎక్స్ పో పోటీలకు ఒంగోలు ఆర్ట్స్ గ్యాలరీ నుండి విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 11 స్థాయిలో శాన్వి శ్రీ మూడో తరగతి కు మెరిట్ సర్టిఫికెట్ తో పాటు మెమొంటో అందుకుంది. స్పెషల్ క్యాటగిరి విభాగంలో పి తేజ 27 సంవత్సరాలు కు అప్ కమింగ్ ఆర్టిస్ట్ సర్టిఫికెట్ తో పాటు మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కళలకు ప్రత్యేక సేవలు అందిస్తున్న ఐదుగురు సీనియర్ కళాకారులకు సన్మానం చేశారు. అందులో ఒంగోలుకు చెందిన సంధ్యా రంగులకు ఈ గౌరవం దక్కింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హై కోర్ట్ జడ్జి గండమనేని రామకృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా పలువురు హాజరయ్యారు.

